# కరెంట్ అఫైర్స్

## జాతీయం

1. ఏటీఎం ఛార్జీలు, బ్యాంకుల రుసుములను సమీక్షించేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు ఎవరి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది? (ఈయన ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ - ఐబీఏకి సీఈఓగా వ్యవహరిస్తున్నారు.)

1) ఆర్‌కే కౌశల్ 2) వీజీ కన్నన్ 3) ఎల్ఆర్ శ్యామ్ 4) పీబీ చక్రవర్తి

2. దేశంలో ప్రజలందరికీ ఏ సంవత్సరం నాటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రకటించారు?

1) 2021 2) 2022 3) 2023 4) 2024

3. భారతదేశంలోనే మొదటిసారిగా 2017 మే లో 'విలేజ్ ఆఫ్ బుక్స్' (పుస్తకాల గ్రామం - పుస్తకాంచ్ గావ్)ను ఏ రాష్ట్రంలోని భిలార్‌లో ఏర్పాటు చేశారు? (ఈ గ్రామంలోని 25 ఇళ్లలో 15 వేలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. దేశంలోనే నాణ్యమైన స్ట్రాబెర్రీలు దొరికే గ్రామంగా పేరున్న భిలార్ ఇప్పుడు పుస్తక ప్రపంచంగా మారిపోయింది. 'పుస్తకాల పట్టణం - టౌన్ ఆఫ్ బుక్స్' అని పిలిచే యునైటెడ్ కింగ్‌డమ్‌లోని హే-ఆన్-వై పట్టణం స్ఫూర్తిగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల కిందట భిలార్‌లో ఈ ప్రాజెక్టును ప్రారంభించింది.)

1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్ 3) మహారాష్ట్ర 4) ఉత్తర్‌ప్రదేశ్

4. ప్రధానమంత్రి కిసాన్ పింఛన్ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు తమవంతుగా ప్రతి నెల ఎంత మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కేంద్రం ప్రకటించింది?

1) రూ. 10 2) రూ. 25 3) రూ. 50 4) రూ. 100

5. ఏ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు అయిదేళ్ల మార్గదర్శక ప్రణాళికను రూపొందించామని ప్రధాని మోదీ ప్రకటించారు?

1) ఫిలిప్పీన్స్ 2) కిర్గిజ్‌స్థాన్ 3) ఇండోనేషియా 4) పై మూడు

**సమాధానాలు:** 1-2; 2-4; 3-3; 4-4; 5-2.

## అంతర్జాతీయం

1. 2019 క్రికెట్ ప్రపంచ కప్ వ్యాఖ్యాతల్లో చోటు పొందిన మహిళ ఎవరు? (ఈ టోర్నీ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మొత్తం 10 దేశాలకు చెందిన 24 మంది కామెంటేటర్ల బృందాన్ని ఎంపిక చేసింది. వీరిలో భారత్ నుంచి సౌరవ్ గంగూలీ, సంజయ్ మంజ్రేకర్, హర్షా భోగ్లే ఉన్నారు.)

1) భారత సంతతికి చెందిన ఇంగ్లండ్ మాజీ క్రికెట్ క్రీడాకారిణి ఇషా గుహ

2) ఇంగ్లండ్ మాజీ హాకీ క్రీడాకారిణి అలీసన్ మిషెల్

3) ఆస్ట్రేలియా మాజీ మహిళా క్రికెటర్ మెలానీ జోన్స్

4) పై ముగ్గురూ

2. 2019 జూన్ 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు జీ - 20 ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంక్ గవర్నర్ల సమావేశాన్ని ఏ దేశంలోని ఫుకుఓకాలో నిర్వహించారు? (కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజిటల్ కంపెనీల లాభాలపై పన్నులు విధించే విషయాన్ని త్వరగా తేల్చాలని ఈ సమావేశంలో భారత్ కోరింది.)

1) జపాన్ 2) చైనా 3) సింగపూర్ 4) ఉత్తర కొరియా

**3.** భారత్ - పాలస్తీనా మధ్య సంబంధాల బలోపేతానికి కృషి చేస్తున్నందుకుగాను ఏ భారత సంతతి వ్యక్తికి 'స్టార్ ఆఫ్ జెరూసలేం' పురస్కారాన్ని ఇటీవల పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ ప్రదానం చేశారు? (ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన జెరూసలేం నగరంలోని 'భారత ధర్మశాల'కు ఈయన డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. 2011లో ఈయనకు భారత ప్రభుత్వం ప్రవాసీ దివస్ సమ్మాన్ పురస్కారాన్ని ప్రదానం చేసింది.)

1) షేక్ నజీర్ హసన్ నఖ్వీ
2) షేక్ మొహమ్మద్ మునీర్ అన్సారీ
3) బాబా ఫరీద్ అబ్దుల్ లాహరీ
4) పర్వేజ్ యాసిన్ అన్సారీ మహబూబ్

**4.** బీబీసీ వరల్డ్ సర్వీస్ 'గ్లోబల్ ఛాంపియన్' పురస్కారాన్ని ఏ స్వచ్ఛంద సంస్థ గెలుచుకుంది? (భారత్‌లోని వేలాది పాఠశాలల్లో పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తున్నందుకు బెంగళూరుకు చెందిన ఈ సంస్థకు ఈ పురస్కారం దక్కింది.)

1) ఈషా ఫౌండేషన్
2) సులభ్ ఇంటర్నేషనల్
3) ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్
4) అక్షయ పాత్ర ఫౌండేషన్

**5.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) 2019 జూన్ 14, 15 తేదీల్లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సును కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో నిర్వహించారు.

బి) ఈ సదస్సులో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగిస్తూ ఆరోగ్యానికి కొత్త భాష్యం చెప్పారు. 'HEALTH' పదంలోని ఒక్కో అక్షరానికి ఒక్కో పదాన్ని అన్వయిస్తూ అది దేశాల మధ్య సహకారానికి స్ఫూర్తి కావాలన్నారు. హెచ్ అంటే హెల్త్‌కేర్, ఈ అంటే ఎకనామిక్ కోఆపరేషన్, ఏ అంటే ఆల్టర్నేట్ ఎనర్జీ, ఎల్ అంటే లిటరేచర్ అండ్ కల్చర్, టీ అంటే టెర్రరిజం ఫ్రీ సొసైటీ, హెచ్ అంటే హ్యుమానిటేరియన్ కో ఆపరేషన్ అని వివరించారు.

సి) చైనా నాయకత్వంలో ఆరు దేశాలతో 2001లో ఎస్‌సీఓ ఏర్పాటైంది.

డి) 2017లో భారత్, పాకిస్థాన్‌ల చేరికతో సభ్య దేశాల సంఖ్య ఎనిమిదికి చేరింది.

1) ఎ మాత్రమే
2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే
4) పైవన్నీ

**సమాధానాలు:** 1-4; 2-1; 3-2; 4-4; 5-4.

## రాష్ట్రీయం

**1.** 2019 జూన్ 10న ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గ తొలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి కిందివాటిలో సరైనవి?

ఎ) రైతుల సంక్షేమానికి ఉద్దేశించిన వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని అక్టోబరు 15 నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ పథకం కింద రైతు యూనిట్‌గా ఏడాదికి రూ.12,500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తారు. దీనివల్ల 56 లక్షల మంది రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది.

బి) ముఖ్యమంత్రి అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు కమిషన్'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కమిషన్ వ్యవసాయంలో పురోగతి, రైతుల సంక్షేమం, ధరల స్థిరీకరణను పర్యవేక్షిస్తుంది.

సి) 2014 నుంచి 2019 వరకు రైతులకు చెల్లించాల్సిన రూ.2,000 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని కూడా రైతులకు చెల్లించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

1) ఎ మాత్రమే
2) ఎ, బి మాత్రమే
3) ఎ, సి మాత్రమే
4) పైవన్నీ

**2.** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సమ్మోహనాస్త్రం, ఎందరొచ్చినా, తెలంగాణ విజయగాథ అనే మూడు పుస్తకాలను ఇటీవల ఎవరు రచించారు?

1) బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్
2) సాహిత్య అకాడమీ ఛైర్మన్ నందినీ సిధారెడ్డి
3) ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
4) ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ

**3.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి   2) గడికోట శ్రీకాంత్ రెడ్డి

3) బూడి ముత్యాల నాయుడు   4) కొరుముట్ల శ్రీనివాసులు

**4.** గ్రామీణాభివృద్ధికి సంబంధించి అమలవుతున్న అన్ని పథకాలపై వివిధ శాఖల మధ్య సమన్వయంతో పాటు మెరుగైన పద్ధతుల్లో అమలు, పర్యవేక్షణకు సమగ్ర రాష్ట్ర స్థాయి సాధికారిక కమిటీ (ఎస్ఎల్ఈసీ)ని తెలంగాణ ప్రభుత్వం ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేసింది?

1) ముఖ్యమంత్రి   2) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

3) ఉప ముఖ్యమంత్రి   4) ఆర్థికశాఖ మంత్రి

**5.** కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు సీఎం కేసీఆర్ ఏ రోజున శంకుస్థాపన చేశారు?

1) 2016 ఏప్రిల్ 2   2) 2016 మే 2   3) 2016 జూన్ 2   4) 2016 జులై 2

**సమాధానాలు:** 1-4; 2-1; 3-2; 4-2; 5-2.

## ఇతరాలు

**1.** అంతర్జాతీయ మార్కెట్ పరిశోధనా సంస్థ కాంటార్ ఇటీవల విడుదల చేసిన 2019 సంవత్సర '100 టాప్ బ్రాండ్స్' నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత విలువైన బ్రాండ్ ఏది?

1) అమెజాన్   2) గూగుల్   3) యాపిల్   4) మైక్రోసాఫ్ట్

**2.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) కల్తీ బారిన పడి ప్రపంచ వ్యాప్తంగా ఆహారం ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో ఆహార-వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ఏటా జూన్ 7న ప్రపంచవ్యాప్తంగా సురక్షిత ఆహార దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. 2018 డిసెంబరులో ఐరాస సాధారణ సభ దీనికి ఆమోదం తెలిపింది.

బి) ఈ నేపథ్యంలో 2019 జూన్ 7న మొదటి సారిగా ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవాన్ని 'ఫుడ్ సేఫ్టీ, ఎవ్రీవన్స్ బిజినెస్' అనే నినాదంతో నిర్వహించారు.

సి) కూరగాయలు - నూనె ఉత్పత్తుల (నియంత్రణ) చట్టం (1947), ఆహార కల్తీ నివారణ చట్టం (1954), పండ్ల ఉత్పత్తుల చట్టం (1955), మాంసాహార ఉత్పత్తుల చట్టం (1973), వంటనూనెల ప్యాకేజింగ్ (నియంత్రణ) చట్టం (1988), పాలు-సంబంధిత ఉత్పత్తుల చట్టం (1992) ఆహార కల్తీని నిరోధించే దిశగా భారత ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలను తెలియజేస్తాయి.

డి) వీటన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకువస్తూ 2006లో దేశంలో సురక్షిత ఆహారం - ప్రమాణాల చట్టం తీసుకువచ్చారు. అన్నిరకాల ఆహారాలు, వాటి తయారీ, పంపిణీ, విక్రయం, దిగుమతుల విషయంలో అనుసరించాల్సిన నిబంధనలు, నియంత్రణలు, ప్రమాణాలను ఈ చట్టంలో చేర్చారు.

1) ఎ, బి మాత్రమే   2) ఎ, బి, సి మాత్రమే   3) ఎ, సి మాత్రమే   4) పైవన్నీ

**3.** దేశంలోనే తొలి త్రీడీ డైనోసార్ ప్రదర్శనశాల, శిలాజ పార్క్‌ను ఏ రాష్ట్రంలోని బాలాసినోర్ సమీపంలోని రయోలీలో ఏర్పాటు చేశారు?

1) ఒడిశా   2) గుజరాత్   3) ఝార్ఖండ్   4) జమ్ముకశ్మీర్

**4.** 2018లో భారత ప్రభుత్వం నెలకొల్పిన నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌స్టిట్యూట్ ఏ నగరంలో ఉంది?

1) భోపాల్   2) లఖ్‌నవూ   3) వడోదర   4) బెంగళూరు

**సమాధానాలు:** 1-1; 2-4; 3-2; 4-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**